ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 Global

https://epaper.eyyaltynews.com/

ఆదివారం 26, నవంబర్ 2023

## కాలేరుకు మద్దతుగా వంజరుల ఇంటింటి ప్రచారం

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 25:** బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కు మద్దతుగా రాష్ట్ర వంజరి సంఘం నాయకులు శనివారం అంబర్ పేట డివిజన్ ప్రేమ్ నగర్, న్యూప్రేమ్ నగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తు ఓటు వేసి కాలేరును భారీ మెజార్టీతో గెలిపించాలని వారు. కోరారు. ఈ ప్రచారంలో రాష్ట్ర వంజరి సంఘం ప్రధాన కార్యదర్శి కందరి వెంకటేశ్, అంబర్ పేట వంజరి సంఘం అధ్యక్షుడు లవంగు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి డి. గంగరాజు, కోశాధికారి వారే బాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ వంజరి నాగరాజు, కరిపె చంద్ర శేఖర్, భాస్కర్ ప్రకాష్, ఎదుగని అశోక్, ఎంకే రాజు, పొత్నాక్ నాగరాజు, అనంత వెంకటేశ్ తదితరులు ఉన్నారు.



న్యూపటేల్ నగర్‌లో కాలేరుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వంజరి సంఘం నాయకులు



ఫైనల్ స్టేజ్‌కు ప్రచారం.. కేసీఆర్ బిగ్ ప్లాన్!



కేసీఆర్ ప్రస్థానం కాంగ్రెస్ నుంచే ప్రారంభమైంది.. ఆ పార్టీకి ప్రాణమిత్రుడు: నరేంద్రమోదీ



సోనియాగాంధీ దయవల్లే ఈ రోజు కేసీఆర్ ముఖ్యమంత్రిగా పాలన చేస్తున్నారు: రాహుల్ గాంధీ





బీఆర్ ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా శనివారం గోల్నాక డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో లోకల్ కార్పొరేటర్ దూసరి లావణ్య, బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్‌తో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు .గడపడపకూ బీఆర్ఎస్ మేని ఫెస్టో వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన ఓటర్లను కోరారు.

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 25




అంబర్ పేట మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్‌లో శనివారం బీజేపీ అభ్యర్థి కృష్ణ యాదవ్ కు మద్దతుగా న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీ సుధాంష త్రివేది హాజరై.. బీజేపీకి మద్దతు కోరారు. అంబర్ పేట నియోజకవర్గంలో బీజేపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 25

## ఆఖరి ఘట్టానికి అంబర్ పేట

# ఎన్నికల వార్

మరి ప్రజల తీర్పు ఎటు వైపు..! • ఇయ్యాల్టి ' పోల్ పాయింట్' ముచ్చట్లలో

ఇయ్యాల్టి POLL POINT ముచ్చట్లు

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 25:అంబర్ పేట ఎన్నికల్లో ప్రచార పర్వం తుది దశకు వచ్చింది. ఇప్పటి దాకా ఇంటింటి ప్రచారం నిర్వహించిన ప్రధాన పార్టీల అభ్యర్థులు అగ్రనేతలను రంగంలో దించి ప్రచారాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. అటు గల్లీ కాలనీ తేడా లేకుండా ప్రచార జోరు కొనసాగిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కు మద్దతుగా మంత్రి కేటీఆర్ రోడ్ షోతో రంగంలోకి దిగనుండగా.. ఇక కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రోహిణ్ రెడ్డికి మద్దతుగా ఆ పార్టీ జాతీయ అగ్రనేతలు కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి డీకే శివకుమార్, బీజేపీ అభ్యర్థి సి.కృష్ణయాదవ్ కు మద్దతుగా కేంద్ర మంత్రులు అమిత్ షా వంటి అగ్రనేతలను రంగంలో దింపి మరీ మరీ ప్రచార హోరు కొనసాగిస్తున్నారు. ఆఖరి ఘట్టానికి చేరుకున్న అంబర్ పేట ఎన్నికల వార్ పై.. మరి నియోజకవర్గం ప్రజల తీర్పు ఎటు వైపు..!.. ఇయ్యాల్టి ' పోల్ పాయింట్' ముచ్చట్లలో.....

### గుడ్ టు గ్రేట్ తెలంగాణ అంటూ బీఆర్ఎస్

గుడ్ టు గ్రేట్ తెలంగాణ అంటూ నినాదం వినిపిస్తున్న బీఆర్ఎస్.. ప్రచారంలో దూకుడు పెంచింది. అటు సీఎం కేసీఆర్ సుడిగాలి పర్యటనలతో ప్రజల్లోనే ఉంటున్నారు. కాంగ్రెస్ వస్తే మళ్లీ దళారుల రాజ్యమేనం టూ విమర్శల దాడి పెంచారు. ధరణి రద్దు అయితే సంక్షేమం కూ డా ఆగిపోతుందన్నారు సీఎం కేసీఆర్. ఢిల్లీ నుంచి వచ్చే నేతల మాట లు విని ఆగం కావొద్దని పిలుపునిస్తున్నారు సీఎం కేసీఆర్. ఇక అంబర్ పేట నియోజకవర్గానికి సంబంధించి మంత్రి కేటీఆర్ ఈ నెల 27న భారీ రోడ్ షో కు సన్నాహాలు చేస్తున్నారు.

### తెలంగాణ దొరల పాలైందంటూ కాంగ్రెస్

అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న తెల ంగాణ దొరలపాలు అయిందంటూ, తెలంగా ణలో మార్పు రావాలని కాంగ్రెస్ అగ్రనేతలు నినదిస్తున్నారు. సోనియా, మన్మోహన్ సింగ్ కారణంగానే తెలంగాణ సాకారమైందని.. ప్రజలు ఈ కాంగ్రెస్‌ను గెలిపించడానికి సిద్ధ మయ్యారన్నారు. గత శుక్రవారం కాచిగూ డలో కాంగ్రెస్ అభ్యర్థి రోహిణ్ రెడ్డికి మద్ద తుగా నిర్వహించిన రోడ్ షోలో కర్ణాటక ఉ పముఖ్యమంత్రి డీకే శివకుమార్ నియోజకవర్గం లో జోష్ పెంచారు.




### అవినీతి పరుల ఆట పట్టిస్తామంటూ బీజేపీ

ఇక బీజేపీ విషాయానికి వస్తే ఆ పార్టీ అగ్రనేతలు రంగంలో దిగి ప్రచారాన్ని పరుగులు తీయిస్తున్నారు. బీజేపీ అభ్యర్థి సి.కృష్ణ యాదవ్ కు మద్ధతుగా కేంద్రమంత్రులను రంగంలో దింపి రాష్ట్రంలో అవినీతి పాలన అంతమే బీజేపీ లక్ష్యం అంటున్నారు. గత శుక్రవారం అంబర్ పేట లో నిర్వహించిన రోడ్ షోలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అవినీతిపరులను జైలుకు పంపుతామంటూ కేంద్రమంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఆఖరి ఘట్టానికి చేరుకున్న అంబర్ పేట ఎన్నికల వార్లో ప్రజల తీర్పు ఎటు వైపు ఎటో వేచి చూడాల్సిందే..

## సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించాలి


### నల్లకుంట ఇంటింటి ప్రచారంలో కాలేరు

40

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 25:** మరోసారి అంబర్ పేటలో బీఆర్ఎస్ జెండా రెపరెపలాడుతుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపుతోనే నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యం అవుతుందని ఆయన అన్నారు. సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదిరించాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నల్లకుంట డివిజన్ లో ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తాను చేసిన అభివృద్ధి పనులను వివరించి ఓటు అడిగారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఓటర్లు ఎక్కడకు వెళ్లిన పూల వర్షం కురిపిస్తూ బ్రహ్మరథం పడుతున్నారని, అభివృద్ధిని చూసి ఓటు వేస్తామని చెప్పారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా డిపాజిట్లు కూడా దక్కవని కాలేరు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని న్నారు. అయితే, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నియోజకవర్గంలో పర్యటిస్తున్న సమయంలో ఆయనకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుంది..



నల్లకుంట ఇంటింటి ఎన్నికల ప్రచారంతో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



గోల్నాక డివిజన్ లోని పలు ప్రాంతాల్లో శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కు మద్దతుగా ఆయన సతీమణి కాలేరు పద్మ, లోకల్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.. కారు గుర్తుకు ఓటు వేయాలని వారు ప్రజలను కోరారు.


ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 25



నల్లకుంటలో కాలేరుకు హారుతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

## 12 శాతం రిజర్వేషన్లు కేసీఆర్ ఝూట మాట

మైనార్టీ సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం • పటేల్ నగర్ సభలో డాక్టర్ రోహిణ్ రెడ్డి




పటేల్ నగర్ సభలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రోహిణ్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 25 :** మైనార్టీ సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని , 12 శాతం రిజర్వేషన్లు కేసీఆర్ ఝూట మాట అని కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వి.రోహిణ్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి అంబర్ పేట డివిజన్ పటేల్ నగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభకు ముఖ్యఅతిథిగా ముస్లిం నాయకులు జమీర్ అహ్మ ఖాన్ బాబా సిద్ధికి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మైనార్టీ సోదరులను కాంగ్రెస్ ప్రభుత్వం కడుపులో పెట్టుకొని చూసుకుంటుందన్నారు. విద్యారంగంలో మైనార్టీ యువతకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు.అంబర్ పేటలో హిందువులు, ముస్లింలు సోదర భావంతో ఒకే కుటుంబం జీవిస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రత్యేక తెలంగాణ ఏర్పడినట్లు గుర్తు చేశారు. పదేళ్ల తర్వాత చూస్తే తెలంగాణాలో కేసీఆర్ కుటుంబానికి లాభం కలిగిందని, ప్రజలకు మాత్రం ఎలాంటి ఉపయోగం జరగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఆరు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చాక తప్పకుండా అమలు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. రైతుల రుణమాఫీ, నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు చర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు నెల నెల 2500 రూపాయల పథకాన్ని s ✓ ా డ ా ప్రారంభించబోతున్నట్లు పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రజలు ఎలాంటి అవినీతి మరకలేని తమకు అవకాశాన్ని ఇచ్చి అభివృద్ధి చేసుకోవాలని కోరారు. 12 శాతం ముస్లిం రిజర్వేషన్లు కేసీఆర్ దొంగ మాటని తెలంగాణ ఉద్యమ సమయంలో ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు కనిపి స్తామని కెసిఆర్ దొంగ మాటలు చెప్పారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారులకు రాగానే ముస్లింలకు పెద్దపీట వేస్తామని రోహిణ్ రెడ్డి హా మీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



హాజరైన జనం

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## రైతుబంధుకు అనుమతి తెచ్చిన సీఎం- దళిత బంధుకు ఎందుకు తేలేదు : రేవంత్ రెడ్డి

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 25: సీఎం కేసీఆర్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జైలుకు పంపించడం ఖాయమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రైతుబంధు కు కేంద్ర ఎన్నికల సంఘం నుంచి అనుమతి తెచ్చుకున్నారని.. అన్నదాతలకు రైతుబంధు ఇస్తే కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. కేసీఆర్ దళిత బంధుకు అనుమతి ఎందుకు తేలేదని ప్రశ్నించారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి కేసీఆర్?కు వ్యతిరేకంగా నిరసనలు చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.





## కేసీఆర్ ప్రస్థానం కాంగ్రెస్ నుంచే ప్రారంభమైంది..

### ఆ పార్టీకి ప్రాణమిత్రుడు: నరేంద్రమోదీ



**ఇయ్యాల్టి న్యూస్, తుక్కుగూడ, నవంబర్ 25:** కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణమిత్రుడని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆయన రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ నుంచి ప్రారంభమైందని, అలాగే గతంలో కాంగ్రెస్ – బీఆర్ఎస్ పొత్తు పెట్టుకున్నాయని గుర్తు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ గెలిస్తే బీఆర్ఎస్‌కు జిరాక్స్ వంటిదేనని మోదీ ఎద్దేవా చేశారు. ఆ రెండు పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని విమర్శించారు. దళితుడిని సీఎంగా చేస్తానని చెప్పిన కేసీఆర్ మాట తప్పారన్నారు. కానీ తాము బీసీని సీఎంగా చేయడానికి కట్టుబడి ఉన్నామన్నారు. మాదిగ సామాజిక వర్గానికి బీఆర్ఎస్ తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు బీజేపీ మద్దతుగా నిలిచిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి నిన్న అధికారులతో భేటీ అయ్యానని, వర్గీకరణ రోడ్డు మ్యాప్ తయారు చేయాలని వారికి సూచించినట్లు చెప్పారు. బీజేపీ గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేసిందని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగులకు కనీసం సమయానికి వేతనాలు కూడా ఇవ్వడం లేదన్నారు. బీఆర్ఎస్ తెలంగాణను అవినీతిలో నెంబర్ వన్‌గా నిలిపిందని ఎద్దేవా చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గిస్తామని, అప్పుడు ధరలు తగ్గుతాయన్నారు.

## ఫైనల్ స్టేజ్‌కు ప్రచారం.. కేసీఆర్ బిగ్ ప్లాన్!



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 25:** ఇంకా కొద్ది రోజులే మిగిలింది. ఓటరు దేవుళ్ళ నిర్ణయం చెప్పే టైమ్ తరుముకొస్తోంది. అన్ని పార్టీలు ఉరకలు.. పరుగులతో ప్రచారం చేసుకుంటున్నాయి. తెలంగాణ వినువీధిలో విమానాలు, హెలికాప్టర్ల రొద పెరుగుతోంది. ఇప్పటిదాకా ఒక లెక్క.. ఇప్పటి నుంచి మరో లెక్క అంటున్నారు గులాబీ బాస్ కేసీఆర్. వ్యూహం మార్చి.. గేర్ మార్చడానికి కేసీఆర్ సిద్ధమవుతున్నారా? ఇప్పటివరకు సాగిన ప్రచారంపై కేసీఆర్‌కు వచ్చిన ఫీడ్ బ్యాక్ ఏంటి? ఇకముందు కేసీఆర్ వ్యూహం ఎలా ఉండబోతోంది?..తెలంగాణ ఎన్నికల తేదీ దగ్గరపడేకొద్దీ అన్ని పార్టీల అగ్రనాయకులు, అభ్యర్థుల్లో గుబులు మొదలైంది. చావో రేవో అన్నట్లుగా అన్ని పార్టీలు పోరాడుతున్నాయి. విమానాలు, హెలికాప్టర్లలో తిరుగుతూ ప్రచారం చేసే అగ్రనేతలు.. రోడ్ షోలు.. ఇంటింటి ప్రచారాలతో అభ్యర్థులు తలమునకలవుతున్నారు. ఇక అధికార బీఆర్ఎస్ ప్రచారంలో స్పీడ్ పెరుగుతోంది. గులాబీ బాస్ కేసీఆర్ వ్యూహం మార్చబోతున్నారు. అదేవిధంగా గేర్ మార్చి ప్రచారంలో మరింత స్పీడ్‌గా దూసుకుపోవాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటివరకు జరిగిన ప్రచార సభలపై పార్టీ నేతల నుంచి సీఎం కేసీఆర్ ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఇప్పటికి దాదాపు 68 సభల్లో కేసీఆర్ పాల్గొన్నారు. సరిగ్గా పోలింగ్ తేదీ దగ్గర పడుతుండటంతో కేసీఆర్ తన వ్యూహాన్ని మార్చబోతున్నారు. గత వారం రోజుల నుంచి మాటల్లో పదును పెంచిన సీఎం కేసీఆర్ రాజకీయ తూటాలు భారీగా పేల్చుతున్నారు. ఏ చిన్న అవకాశాన్ని వదులు కోవడం లేదు. ఇక ప్రచార సరళి, డోర్ టూ డోర్ క్యాంపెయిన్‌పై కూడా కేసీఆర్ ఆరా తీశారు. సంక్షేమ పథకాలు అందిన లబ్దిదారులను ఎంత మందిని కలిశారు? వారి నుంచి వచ్చిన రెస్పాన్స్ ఏంటి? అంటూ అన్ని జిల్లాల నుంచి ఫీడ్ బ్యాక్ రిపోర్ట్ తీసుకున్నారు. అందులో సంక్షేమ పథకాలు పొందిన లబ్ధి దారులు నుంచి పాజిటివ్ రెస్పాన్స్ గులాబీ బాస్‌కు అందింది. అంతేకాదు యువతలో కొంత వ్యతిరేకత వ్యక్తం అవుతోందనీ ఎన్నికల తేదీ నాటికి వారికి ఏదో ఒక భరోసా కల్పిస్తే పెద్దగా నష్టం ఉండదని బీఆర్ఎస్ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజల ప్రభుత్వం వస్తుందని

### సోనియాగాంధీ ఆశపడ్డారు: ప్రియాంక గాంధీ



**ఇయ్యాల్టి న్యూస్, మధిర, నవంబర్ 25**: తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజా ప్రభుత్వం వస్తుందని సోనియాగాంధీ ఆశపడ్డారని, కానీ ఈ తొమ్మిదిన్నరేళ్ల కాలంలో ప్రజల ఆశలు నెరవేరలేదని ఏఐసీసీ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ అన్నారు. లో నిర్వహించిన ప్రచార సభలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ... మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గానికి రావడం ఆనందంగా ఉందన్నారు. భట్టి పాదయాత్ర చేసినందుకు అభినందిస్తున్నానన్నారు. రాత్రి సోనియాగాంధీకి ఫోన్ చేశానని, భట్టి నియోజకవర్గానికి వెళ్తున్నట్లు చెప్పానన్నారు. భట్టి తెలంగాణ కోసం ఎంతో ఉద్యమించారని ఆమె గుర్తు చేసుకున్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తరహా తెలంగాణలో భట్టి పాదయాత్ర చేశారని కితాబునిచ్చారు. వీరు తమ పాదయాత్రల ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకున్నారన్నారు. తెలంగాణ ప్రజల కలలు సాకారం చేయడానికి బలమైన ప్రభుత్వం రాబోతుందని సోనియా గాంధీ బలంగా నమ్ముతున్నారన్నారు. ప్రజల బాధలను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ప్రభుత్వ పెద్దలు సంపదను దోచుకున్నారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. పెరిగిన ధరలతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. పేపర్ లీకులు జరుగుతుంటే తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతమన్నారు. తాను 30 నిమిషాలు మాట్లాడితే మూడుసార్లు కరెంట్ పోయిందన్నారు.

## సోనియాగాంధీ దయవల్లే ఈ రోజు కేసీఆర్ ముఖ్యమంత్రిగా పాలన చేస్తున్నారు: రాహుల్ గాంధీ



**ఇయ్యాల్టి న్యూస్, నిజామాబాద్, నవంబర్ 25:** కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి తెలంగాణను పరిపాలిస్తున్నారంటే అందుకు కారణం సోనియాగాంధీయేనని, ఆమె దయవల్ల, రాజ్యాంగం దయవల్ల, పార్లమెంటరీ సిస్టం వల్ల రాష్ట్రం వచ్చిందని గుర్తుంచుకోవాలని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా బోధన్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... ఈ రోజు అక్రమాలు చేసి సంపాదిస్తున్న డబ్బు అంతా కేసీఆర్ ఇంటికి చేరుకుందని ఆరోపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, నేతల వద్ద కూడా ఈ అక్రమార్జన ఉందన్నారు. తెలంగాణ ఇచ్చేటప్పుడు ఇలాంటి పరిస్థితి వస్తుందని ఊహించలేదన్నారు. ఇక్కడి యువత కలలను, ఆశయాలను బీఆర్ఎస్ నాశనం చేసిందన్నారు.కుటుంబ పాలన, అవినీతి పాలన వల్ల తెలంగాణ ఎంతో నష్టపోయిందన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన కనిపించడంలేదని ఆరోపించారు. తెలంగాణలో ల్యాండ్, శాండ్, వైన్స్ మాఫియా పెరిగిందని, ఆ డబ్బంతా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటికే చేరిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా దోచుకున్నారని ఆరోపించారు. దొరల పాలనను అంతం చేసి ప్రజాపాలనను తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ పాలనలో గ్యాస్ సిలిండర్ ధర రూ.1,200కు పెరిగిందని మండిపడ్డారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ఆ వర్గానికి ఖర్చు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని పునరుద్ఘాటించారు. పేదల గురించి ఆలోచించేది కాంగ్రెస్ పార్టీయే అన్నారు.

## హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబు, వైఎస్ కృషి చేశారు:

### కాంగ్రెస్ నేత డీకే శివకుమార్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 25:** హైదరాబాద్ అభివృద్ధికి టీడీపీ అధినేత చంద్రబాబు, దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి కృషి చేశారని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనతో ప్రజలు సిగిపోయారన్నారు. తెలంగాణలో ఎక్కడ చూసినా ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. హైదరాబాద్, బెంగళూరు నగరాలు దేశానికి కవల పిల్లల వంటివన్నారు. తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో దేశమే కాదు... ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు.తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి ప్రజలు బహుమతి ఇచ్చే సమయం వచ్చిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలన కోసం ఎదురు చూస్తున్నారన్నారు. కర్ణాటకలో తమ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. కర్ణాటక గురించి కేసీఆర్, కేటీఆర్ తెలుసుకుంటే మంచిదన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీని కచ్చితంగా అమలు చేస్తామన్నారు.

## సమైక్యవాదులకు మానుకోట చుక్కలు చూపింది..

### ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీలకు చూపించండి: హరీశ్ రావు



**ఇయ్యాల్టి న్యూస్, మహబూబాబాద్ , నవంబర్ 25:** టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి బూతులు తప్ప భవిష్యత్తు తెలియదని మంత్రి హరీశ్ రావు అన్నారు. మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ నాయక్‌కు మద్దతుగా నిర్వహించిన రోడ్డు షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఓట్లు అడిగేందుకు వస్తోన్న బీజేపీ, కాంగ్రెస్‌లకు మానుకోట దమ్మెంటో చూపించాలని పిలుపునిచ్చారు. ఉద్యమం సమయంలో సమైక్యవాదులకు మానుకోట చుక్కలు చూపిందన్నారు. సమైక్యవాదులు దండయాత్రకు వచ్చిన రోజు మానుకోట ప్రజలు తరిమికొట్టారని గుర్తు చేశారు. మానుకోట మట్టికి, రాళ్లకు దండం పెడుతున్నానన్నారు. మానుకోట దెబ్బతో సమైక్యవాదులు వెనక్కి పరుగెత్తారని, ఇప్పుడూ అలాంటి చైతన్యం రావాలని ప్రజలనుద్దేశించి అన్నారు. తెలంగాణ మీద దండెత్తడానికి వస్తోన్న ఢిల్లీ పార్టీలకు మానుకోట దమ్మేంటో చూపించాలన్నారు.

## కేసీఆర్ పాలనలో తెలంగాణ దివాలా తీసింది: అమిత్ షా విమర్శలు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 25:** హెూంమంత్రి అమిత్ షా విమర్శించారు. 1,200 మంది బలిదానాలతో తెలంగాణ ఏర్పడితే... రాష్ట్రాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. మిగులు ఆదాయం ఉన్న తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టేశారని అన్నారు. లక్ష రుణ మాఫీ చేయలేదని, నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, ఉద్యోగాలను భర్తీ చేయలేదని విమర్శించారు. ఈరోజు హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతి జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తానన్న కేసీఆర్ ఆ హామీని నిలుపుకోలేదని అమిత్ షా విమర్శించారు. రాష్ట్రంలో వందల కోట్ల గ్రానైట్ కుంభకోణం జరిగిందని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ఎన్నికల ముందు వేర్వేరు కండువాలతో వస్తారని... ఎన్నికలయ్యాక కలిసిపోతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినా బీఆర్ఎస్, ఎంఐఎంలకు ఓటు వేసినట్టేనని చెప్పారు. తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని అమిత్ షా అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే అవినీతి ఉండదని చెప్పారు. ముస్లిం రిజర్వేషన్లను తీసేస్తామని అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వానికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ ఎన్నికలు తెలంగాణకు అవసరమని చెప్పారు. తెలంగాణ ప్రజల ఓటు మన దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు.

## రేవంత్ రెడ్డికి కొనుగోళ్లు చేయడం అలవాటే: మంత్రి కేటీఆర్



**ఇయ్యాల్టి న్యూస్, కామారెడ్డి , నవంబర్ 25:** టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి కొనుగోళ్లు చేయడం అలవాటేనని మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. శనివారం ఆయన కామారెడ్డి జిల్లా బిక్కనూరులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... రైతులకు మూడు గంటల విద్యుత్ చాలని కాంగ్రెస్ పార్టీ చెబుతోందని, అలాంటి పార్టీని గెలిపిస్తే అంతే సంగతులు అన్నారు. కాంగ్రెస్ మార్పు అని అంటోందని.. అంటే ఆ మార్పు ఆరు నెలలకు ఓసారి ముఖ్యమంత్రిని మార్చడమని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎన్‌కౌంటర్లు, అరాచకాల పాలన తీసుకు వస్తారా? అని మండిపడ్డారు. మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చావునోట్లో తలపెట్టి తెలంగాణను సాధించారని చెప్పారు. మనందరి కోసం పద్నాలుగేళ్ల పాటు ఢిల్లీ రాక్షసులతో పోరాడారన్నారు. 65 ఏళ్లలో కాంగ్రెస్ చేయలేని పనులు ఈ తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. కొంతమంది లేనిపోని అసత్య ప్రచారాలు చేస్తున్నారని, అసైన్డ్ భూములు ఉన్న వారికే పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. మళ్లీ గెలిచాక పెన్షన్ పెంచుతామన్నారు. ఏ రాష్ట్రంలోను బీడీ కార్మికులకు పెన్షన్ ఇవ్వరని, కేసీఆర్ ఇస్తున్నారన్నారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

# ఆ రాష్ట్రాలకు భారీ వర్ష సూచన.. ఎల్లో అలెర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ..!

**ఇయ్యాల్టి న్యూస్, వెదర్, నవంబర్ 25:** దేశంలోని పలు రాష్ట్రాల్లో మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. గుజరాత్, మహారాష్ట్ర తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. వచ్చేవారం దక్షిణ రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. శని, ఆదివారాల్లో మహారాష్ట్రలోని థానే, పాల్ఘర్, రాయ్‌గఢ్‌లలో కూడా భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతోందని, దీని ప్రభావంతో పలు రాష్ట్రాల్లో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.ఇప్పటికే తమిళనాడు, కేరళలో భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. తమిళనాడులో భారీ వర్షాల కారణంగా రాజధాని చెన్నైలోని పాఠశాలలు మూతపడ్డాయి. అలాగే, హిమాచల్ ప్రదేశ్‌లోని కొన్ని చోట్ల ఆదివారం వర్షం, మంచు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. హిమాచల్‌లోని ఎత్తైన కొండ ప్రాంతాల్లో మంచు కురుస్తుందని అంచనా చేసింది. దీని కారణంగా మైదాన ప్రాంతాల్లో చలి పెరుగుతుందని, త్వరలో జమ్మూకశ్మీర్‌లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. కశ్మీర్‌లో ప్రస్తుతం పొగమంచు పెరగ్గా.. రాబోయే కొద్దిరోజుల పాటు కొనసాగుతుందని వాతావరణ వివరించింది.





## సమగ్ర దర్యాప్తు జరగకుండానే నిందలా..? కెనడాపై భారత హైకమిషనర్ ఆగ్రహం..!




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 25: కెనడాలో ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్యపై సమగ్ర దర్యాప్తు జరుగక ముందే నిందలు వేయడంపై భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ మండిపడ్డారు. నిజ్జార్ హత్యకు సంబంధించి చేస్తున్న ఆరోపణలుపై సాక్ష్యాధారాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వ ప్రమేయం ఉందని కెనడా ప్రధాన మంత్రి ట్రూడో చేసిన ఆరోపణలపై ప్రశ్నించారు.ఆయన స్పందిస్తూ విచారణ పూర్తికాక ముందే భారత్‌ను దోషిగా నిర్ధారించారని.. ఇది చట్టపరంగా సరైందేనా అంటూ ప్రశ్నించారు. భారత్‌ను విచారణకు సహకరించమని అడిగారని.. అయితే, క్రిమినల్ టర్మినాలజీని ప్రకారం.. ఎవరినైనా విచారణకు సహకరించమని కోరడం.. వారు అప్పటికే దోషి అని అర్థమని తెలిపారు. అయితే, ఆరోపణలకు సంబంధించి ఏవైనా ఆధారాలుంటే ఇవ్వాలని కోరామని, ఇస్తే వాటిని పరిశీలిస్తామని చెపపినట్లు పేర్కొన్నారు.ఇదిలా ఉండగా.. జూన్ 18న సర్రేలోని గురుద్వారా వెలుపల ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్య జరగ్గా.. ఇందులో భారత్ ప్రమేయం ఉందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించారు. ఈ వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. కెనడా చేసిన ఆరోపణలను భారత్ కొట్టిపడేసింది. ఆరోపణలు పూర్తిగా అసంబద్ధమని, కేవలం ప్రేరేపితమైనని స్పష్టం చేసింది. ఆ తర్వాత ఒట్టావా భారతీయ దౌత్యవేత్తను కెనడా విడిచి వెళ్లాలని ఆదేశించగా.. భారత్ సైతం ఆ దేశ దౌత్యవేత్తను బహిష్కరించింది.

## 42 మంది ఖైదీలకు బదులుగా 14 మంది బందీల రిలీజ్



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 25:** హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయిలీలను బందీ చేసిన విషయం తెలిసిందే. అయితే 42 మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసిన నేపథ్యంలో ఇవాళ హమాస్ చెరలో ఉన్న 14 మంది బందీలు విడుదల కానున్నట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. హమాస్, ఇజ్రాయిల్ మధ్య ఇటీవల తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. ఈ నేపథ్యంలోనే ఖైదీల అప్పగింతకు బదులుగా బందీలను విడుదల చేయనున్నారు. డజన్ల సంఖ్యలో వృద్ధులు, మహిళలు, చిన్నారులు రిలీజ్ కానున్నట్లు ఇజ్రాయిల్ దళాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం హమాస్ ఉగ్రవాదుల వద్ద ఇంకా 150 మందికిపైగా బందీలు ఉన్నట్లు తెలుస్తోంది.

## రాజస్థాన్ ఎన్నికల్లో రెండు వర్గాల మధ్య ఘర్షణ.. రంగంలోకి కేంద్ర బలగాలు



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 25**: రాజస్థాన్‌లో శనివారం పోలింగ్ సందర్భంగా రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. రాళ్లు రువ్వుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న కేంద్ర బలగాలు వెంటనే ఆ పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకున్నాయి. పరిస్థితిని చక్కదిద్దాయి. సికార్ జిల్లాలోని ఫతేపూర్‌లో ఈ సంఘటన జరిగింది. ఒక పోలింగ్ బూత్ సమీపంలో రెండు వర్గాలకు చెందిన ప్రజలు ఘర్షణకు దిగారు. రాళ్లు విసురుకున్నారు. సమీపంలోని ఇళ్లు, భవనాల పైనుంచి కూడా రాళ్లు రువ్వారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.కాగా, ఈ విషయం తెలిసిన వెంటనే కేంద్ర బలగాలకు చెందిన పారామిలిటరీ దళాలు, పోలీసులు ఆ పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకున్నారు. ఘర్షణకు దిగిన గ్రూపులను చెదరగొట్టారు. అక్కడి పరిస్థితిని చక్కదిద్దారు. ఈ సంఘటన నేపథ్యంలో తాత్కాలికంగా నిలిచిన పోలింగ్ అనంతరం కొనసాగింది. ఈ ఘర్షణకు సంబంధించిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. మరోవైపు రాజస్థాన్ వ్యాప్తంగా 51,000 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరుగుతున్నది. శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయం వరకు 55.63 శాతం ఓటింగ్ నమోదైంది.

## రాజస్థాన్ ఎలక్షన్స్: ఓటు వేసేందుకు పెళ్లికొడుకు బ్యాండ్ బాజాతో వచ్చాడు




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 25:** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. అక్కడక్కడ చిన్నచిన్న సంఘటనల మధ్య పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటి గంవరకు 40.27 శాతం ఓటింగ్ నమోదు అయింది. ఢోల్పూర్ లో 46.30 శాతం, దౌసాలో 37.28 శాతం, జైపూర్ లో 40.32 శాతం, సీఎం గెహ్లాట్ నియోజకవర్గంలో 37.89 శాతం, జోధ్ పూర్ లో 37.68 శాతం ఓటింగ్ నమోదు అయింది. ఈ క్రమంలో రాజస్థాన్ ఎన్నికల్లో ఓపెళ్లికొడుకు బ్యాండ్ బాజా, బారాత్ తో ఓటు వేయడానికి వచ్చారు. పెళ్లి కొడుకుతో పాటు పెళ్లిబృందం కూడా పోలింగ్ కేంద్రానికి వచ్చింది. ఈ సందర్భంగా వరుడు ఓటు ప్రాముఖ్యతను వివరించారు. పెళ్లికి ముందు అభివృద్ధికి ఓటేశానని చెప్పారు.మరోవైపు ఝులావర్ లో కొత్త జంట కూడా ఓటు హక్కు వినియోగించుకున్నారు. వరుడు సచిన్ , వధువు ప్రీతి ఓటింగ్ ప్రాధాన్యత ఇచ్చి పెళ్లి డ్రెస్సులో ఓటు వేయడానికి వెళ్లారు. కుటుంబ సమేతంగా ఓటే వేసేందుకు వచ్చారు ఈ నవదంపతులు.. ఓటు ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేశారు.

## తేజస్? యుద్ధ విమానంలో మోదీ రైడ్?-

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 25:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తేజస్ యుద్ధ విమానంలో విహరించారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన తేజస్ యుద్ధ విమానంలో ఉత్సాహంగా ప్రధాని మోదీ ప్రయాణించారు. ఈ అనుభవం స్వదేశీ ఉత్పత్తులపై.. తనకున్న నమ్మకాన్ని మరింత బలోపేతం చేసిందని ఆయన తెలిపారు. శనివారం ఉదయం బెంగళూరు హెచ్‌ఏఎల్ కంపెనీని సందర్శించిన ప్రధాని.. తేజస్ ఫైటర్ జెట్ల తయారీ గురించి తెలుసుకున్నారు. యుద్ధ విమానాల ఉత్పత్తి కేంద్రాన్ని కూడా మోదీ పరిశీలించారు. %ఖాకీ% పైలెట్ల దుస్తులు ధరించిన మోదీ తేజస్ యుద్ధ విమానంలో ప్రయాణించారు. మన దేశ సామర్థ్యం... నూతన ఆశావాదాన్ని, గర్వాన్ని కలిగిస్తోందని పేర్కొన్నారు. స్వయం సమృద్ధిలో మనం ప్రపంచంలో ఏ దేశానికి తక్కువ కాదన్న ప్రధాని.. వైమానిక దళం, కు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. తేజస్? అనేది దేశీయంగా తయారైన సింగిల్ ఇంజిన్? యుద్ధ విమానం. ఆర్మీ, వాయుసేన కోసం దీనిని హిందుస్థాన్?



ఏరోనాటిక్స్ లిమిటెడ్ తేజస్?ను తయారు చేసింది.

## బర్త్ డే గిఫ్ట్‌గా దుబాయ్ కు తీసుకెళ్ళమన్న భార్య..

### నో చెప్పిన భర్త.. ఆ మహా ఇల్లాలు ఏం చేసిందంటే



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 25:** పుట్టిన రోజున తమ భార్యకు ప్రత్యేకమైన బహుమతి ఇవ్వాలని, ఆమెను ప్రత్యేక ప్రదేశానికి తీసుకెళ్లాలని కొంతమంది భర్తలు ముందుగానే ప్లాన్ చేసుకుంటారు. అలాగే, తన పుట్టినరోజు ప్రత్యేకంగా ఉండాలని కోరుకునే మహిళలు, తన భర్త నుండి సర్‌ప్రైజ్ ఉండాలని ఆశిస్తారు. మరికొందరు అడిగినవి ఇవ్వకపోతే ఇంటి నుండి వెళ్లిపోతారు. ఇలా రకరకాల ఆలోచనలు కలిగి ఉంటారు చాలా మంది దంపతులు. అయితే మహారాష్ట్రలోని పూణెలో ఓ షాకింగ్ ఘటన జరిగింది. తన పుట్టిన రోజు వేడుకలు దుబాయ్‌లో గ్రాండ్‌గా నిర్వహించాలని కోరుకున్న ఓ భార్య తన భర్త అందుకు నిరాకరించటంతో.. అతని ముక్కుపై ఒక్క గుద్దు గుద్దితే దెబ్బకు అతడు ప్రాణాలు వదిలేశాడు. పూర్తి వివరాల్లోకి వెళితే..పూణేలోని వాన్‌వాడి ప్రాంతంలోని ఓ లగ్జరీ హౌసింగ్ సొసైటీ ఫ్లాట్‌లో శుక్రవారం జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. నిఖిల్ ఖన్నా అనే 38 ఏళ్ల వ్యక్తి దురదృష్టవశాత్తు మరణించాడు. అతను కన్‌స్ట్రాక్షన్ బిజినెస్ చేస్తుండేవాడు. రేణుకతో ఆరేళ్ల క్రితం నిఖిల్‌కు వివాహమైంది. అయితే, ఇటీవల రేణుక పుట్టినరోజు సందర్భంగా ఆమె తన భర్త నుంచి ఎన్నో ఆశించింది. బర్త్‌డే వేడుకల కోసం తనను దుబాయ్‌కు తీసుకెళ్లాలంటూ పట్టుబట్టింది. అందుకు నిఖిల్ నిరాకరించాడు. దాంతో రేణుక తీవ్ర నిరాశకు లోనైంది. మనస్తాపంతో అతనితో వాగ్వాదానికి దిగింది. అంతేకాదు.. ఆమె పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఖరీదైన బహుమతులు కూడా ఇవ్వలేదని.. వారి మధ్య వాగ్వాదం జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.. అని వాన్‌వాడి పోలీస్ స్టేషన్‌కు చెందిన సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు.రేణుక పుట్టినరోజు సెప్టెంబర్ 18. ఆ రోజు దుబాయ్ వెళ్లి అక్కడ పుట్టినరోజు జరుపుకోవాలని భావించింది. కానీ భర్త తన కోరిక తీర్చకపోవడంతో మనస్తాపం చెందింది. ఆ తర్వాత నవంబర్ 5న వీరి పెళ్లిరోజు. కనీసం ఆ రోజైన తన భర్త నుంచి ఖరీదైన బహుమతి వస్తుందని ఊహించింది. అది కూడా ఫేయిల్ అయ్యింది. రేణుక తన బంధువుల్లో ఒకరి పుట్టినరోజు వేడుకల కోసం ఢిల్లీ వెళ్లాలనుకుంది..కానీ, తన భర్త నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఇలా తను ఏది కోరకున్నా భర్త ఇవ్వకపోవటంతో చిర్రెత్తిపోయిన రేణుక ఈ శుక్రవారం రోజున అతనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దాంతో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. కోపంతో రేణుక పిడికిలి బిగించి భర్త ముక్కుపై కొట్టింది. అతని ముక్కు, కొన్ని పళ్ళు విరిగిపోయాయి. దీంతో నిఖిల్‌కు తీవ్ర రక్తస్రావం జరిగి స్పృహతప్పి పడిపోయాడు.ఇరుగుపొరుగు వారి నుంచి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. నిఖిల్‌ను సాసూన్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. నిఖిల్‌ను రేణుక తన పిడికిలితో కొట్టిందా, లేక మరేదైనా వస్తువును ఉపయోగించారా అనే కోణంలో విచారణ జరుగుతోంది. పోస్టుమార్టం రిపోర్టు వచ్చిన తర్వాతే మృతికి కచ్చితమైన కారణం తెలియనుంది. పోలీసులు రేణుకను అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ చేపట్టారు.

## ఓ మైగాడ్.. 'ఆరు లక్షలు' టిప్ ఇచ్చిన మహిళ.. కట్ చేస్తే!


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 25:** సాధారణంగా రెస్టారెంట్స్, హోటల్స్ కు వెళ్లినప్పుడు.. తమకు సర్వ్ చేసిన వెయిటర్స్ ఎంతో కొంత టిప్ ఇవ్వడం సర్వ సాధారణం. తమకు సర్వ్ చేసిన పద్ధతి ప్రకారం, మాట్లాడిన విధానం ప్రకారం తమకు నచ్చినంత డబ్బును టిప్ గా ఇస్తారు. ఆ టిప్ కోసం కూడా వెయిటర్స్ ఎంతో ఆతృతగా ఎదురు చూస్తూంటారు. ఇప్పుడు ఈ విషయం ఎందుకు చర్చలోకి వచ్చిందంటే.. ఈ మధ్య వెయిటర్స్ కు భారీగా టిప్స్ ను ఇస్తున్నట్టు వార్తల్లో పలు వార్తలు సోషల్ మీడియాలో షికార్లు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఆమెరికాకు చెందిన ఓ మహిళ ఏకంగా.. ఆరు లక్షల రూపాయలను టిప్ గా ఇచ్చింది. అంది కూడా ఆన్ లైన్ లో పేమెంట్ రూపంలో చెల్లించింది. ఏంటి షాక్ అవుతున్నారా. ఇది నిజమే.అదేంటి హోటల్స్ లేదా రెస్టారెంట్లకు వెళ్లి తింటే కదా.. టిప్ అనేది ఇస్తారు. ఇప్పుడు ఆన్ లైన్ లో కూడా ఇస్తున్నారా అని అవాక్కయారు కదా. అవును ఇది నిజమే. ఇక్కడే కట్ చేస్తే.. ఆ మహిళ ఇప్పుడు ఖంగు తుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన స్టోరీ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. మరి ఆ స్టోరీకి సంబంధించిన విషయాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.వెరా కానర్ అనే అమెరికా మహిళ.. బ్యాంక్ ఆఫ్ అమెరికా క్రెడిట్ కార్డ్ ని ఉపయోగించి.. సబ్ వేలో ఓ శాండ్ విచ్ ని ఆర్డర్ చేశారు. దీని పేమెంట్ చెల్లిస్తున్నప్పుడు అనుకోకుండా.. 7,000 %వి% (రూ. 6 లక్షలు) కంటే ఎక్కువ టిప్ చెల్లించారు. శాండ్ విచ్



ధర %వి%7.54 (రూ. 628) అయితే ఆమె అనుకోకుండా.. %వి%7,105.44 చెల్లించారు. అంటే భారత కరెన్సీలో రూ.6 లక్షల కంటే ఎక్కువే. దీన్ని మొదటగా ఆమె గనించలేదు. అయితే వారం చివరిలో ఆమె తన క్రెడిట్ కార్డ్ స్టేట్ మెంట్ ను తనిఖీ చేసినప్పుడు ఆ ఛార్జీని చూసి షాక్ అయింది.అది చూసి షాక్ వెరా కానర్ షాక్ అయినట్లు పేర్కొన్నారు. ఆ తర్వాత ఆమె బ్యాక్ ఆఫ్ అమెరికాతో ఛార్జీని వివాదం చేశారు. కానీ ఆమె దావా మొదట తిరస్కరించబడింది. ఇది ఎంతో సులభమైన పరిష్కారం అనుకున్నా.. కానీ నాకు బ్యాంకు నుండి తిరస్కరణ వచ్చింది. ఛార్జ్ ఎందుకు తిరస్కరించారాలో లేఖలో కూడా పేర్కొనలేదని ఆమె స్థానిక ఛానెల్స్ తో చెప్పారు. సహాయం కోసం సబ్ వేని కూడా సందర్శించినట్లు కానర్ తెలిపారు. మహిళ శాండ్ విచ్ కోసం ఇంకా చెల్లించాల్సి ఉన్నందున బ్యాంకు వాపసు నిరాకరించింది. ఆ తర్వాత కానర్ మళ్లీ బ్యాంకులో దావాను సమర్పించారు. చివరకు బ్యాంకు ఆమెకు తాత్కాలిక క్రెడిట్ కార్డ్ జారీ చేయబడింది.

## దళిత బాలుడికి మూత్రం తాగించి దాడి- కనుబొమ్మలు పీకేసి దారుణం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 25:** బాలికను వేధిస్తున్నాడన్న ఆరోపణలతో ఓ దళిత బాలుడిపై క్రూరంగా దాడి చేశారు కొందరు యువకులు. అతడికి మూత్రం తాగించి, కనుబొమ్మలు పీకేసి, నోట్లో బురద కుక్కి కొట్టారు. ఈ ఘటన ఉత్తర్?ప్రదేశ్?లోని జౌన్?పుర్?లో జరిగింది. సుజన్?గంజ్? పోలీస్ స్టేషన్? పరిధిలో జరిగిన ఈ ఘటనపై ఇరుపక్షాలు ఫిర్యాదు చేశాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు.ఓ బాలిక తాను కళాశాలకు వెళ్తుండగా.. కొందరు వేధిస్తున్నారని ఇంట్లో వాళ్లకు చెప్పింది. దీంతో ఆగ్రహించిన కుటుంబసభ్యులు.. ఆ బాలుడిని ఖుతహాని గ్రామంలోని పెట్రోల్? బంక్ వద్ద పట్టుకుని దారుణంగా కొట్టారు. అతడిని బురదలో పడేసి కొడుతూ.. నోట్లో మట్టి కుక్కారు. అంతటితో ఆగకుండా మూత్రాన్ని తాగించారు. ఆ తర్వాత అతడి కనుబొమ్మలు సైతం పీకేశారు. అనంతరం అక్కడకు చేరుకున్న బాలుడి తండ్రిని సైతం కొట్టారు. అనంతరం ఇరుపక్షాలు పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. కేసు



నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాలుడిని వైద్య పరీక్షల కోసం ఆస్పత్రికి తరలించారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

చూసి ముర్వాలే

ఆదివారం 26, నవంబర్ 2023



## వైట్ మిడ్డీలో వావ్ అనిపిస్తున్న స్రవంతి చొక్కారపు.. ఈ లేటెస్ట్ పిక్స్ చూశారా?



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 25**:బిగ్ బాస్ హాట్ బ్యూటీగా గుర్తింపు తెచ్చుకున్న స్రవంతి చొక్కారపు గురించి అందరికీ తెలిసిందే. ఓవైపు షోలు, మరోవైపు సినిమాలు చేసుకుంటూనే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తనకు సంబంధించిన హాట్ హాట్ ఫొటోలను నెట్టింట షేర్ చేస్తూ కుర్రకారు గుండెల్లో హీటు పుట్టిస్తుంటుంది.తాజాగా ఈ ముద్దుగుమ్మ ఇన్ స్టాగ్రామ్ వేదికగా వైట్ కలర్ మిడ్డీ వేసుకొని దిగిన ఫొటోలను షేర్ చేసింది. అందులో పైనుంచి కింద వరకు అందాలన్నీ కనిపించేలా అద్భుతమైన స్టిల్స్ ఇచ్చింది. ఈ ఫొటోలు చూసిన నెటిజెన్లు పెద్ద ఎత్తున లైకులు, కామెంట్లు, షేర్లతో రచ్చ చేస్తున్నారు.

## లైంగిక వేధింపులు .. మా బాబాయ్ ఇమేజ్ ని డ్యామేజ్ చేయాలనే కుట్ర



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 25:గత మూడు రోజులుగా బాలకృష్ణకు సంబంధించిన వార్త ఒకటి సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. తమిళ నటి విచిత్ర ఓ ప్రముఖ తెలుగు హీరో తనని వేధించాడని చెప్పి సంచలనం సృష్టించింది. తన కెరీర్ స్టార్టింగ్‌లో ఓ తెలుగు సినిమాలో నటించానని..ఆ సినిమాలోని హీరో తనని వేధించినట్లు విచిత్ర చెప్పుకొచ్చింది.సినిమా షూటింగ్‌లో భాగంగా తాము కేరళ వెళ్లగా..అక్కడ హీరోతో తనకి పరిచియం అయిందని..తాను ఎవరో కూడా తెలియకుండానే రాత్రి నా రూమ్‌కి వచ్చేయ్ అన్నాడని ఆమె తెలిపింది. కాని నేను అలా చేయలేదని...దీంతో షూటింగ్ సమయంలో నన్ను చాలా ఇబ్బంది పెట్టారని..ఆ హీరో రోజూ తాగొచ్చి నా రూమ్ డోర్ కొట్టేవాడని.. నేను భయపడిపోయే దాన్ని అని నటి విచిత్ర వెల్లడించింది. అయితే ఆమె ఆరోపణలు చేసింది టీడీపీ ఎమ్మెల్యే, హీరో బాలకృష్ణ మీదనే అని జనం కామెంట్ చేస్తున్నారు. విచిత్ర తమిళంలో కాకుండా వేరే భాషలో నటించిన ఏకైక చిత్రం తెలుగులోనే. అది కూడా బాలకృష్ణ హీరోగా వచ్చిన 'భలేవాడివి బాసూ' ఈ సినిమాలో శిల్పాషెట్టి, అంజల ఝవేరీ హీరోయిన్‌లుగా నటించగా నటి విచిత్ర గిరిజన యువతి పాత్రలో కనిపించింది. ఆ సినిమా 2001లో వచ్చింది.. దీంతో నటి విచిత్ర చెప్పింది బాలయ్య గురించే అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. కాగా ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇక ఈ విషయమై అందరూ బాలయ్యపై రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు.ఈ నేపధ్యంలో నందమూరి చైతన్య కృష్ణ రియాక్ట్ అయ్యారు. బాలయ్య మీదే విచిత్ర ఆరోపణలు చేసిందని స్పష్టమయ్యేలా ఆయన మాట్లాడారు. అయితే ఆమె చేసిన కామెంట్లను చైతన్య కృష్ణ తోసిపుచ్చాడు.ఆయన అలా వల్గర్‌గా ప్రవర్తించరు.. బాబాయ్‌ని డ్యామేజ్ చేయాలని చూస్తున్నారు.. హ్యాట్రిక్ హిట్ వచ్చింది కదా? అందుకే ఇలా ఆరోపణలు చేసి డౌన్ చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఏ హీరో కూడా అలా ప్రవర్తించరు.. ఏదో డైలాగ్ సరిగ్గా చెప్పకపోతే.. ఫీల్ అవుతారు.. అలాంటివి ఉంటాయోమే కానీ ఇలాంటివి ఉండవు అంటూ చైతన్య కృష్ణ చెప్పిన మాటలు ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.

## బిగ్ బాస్ ఇనాయా ఓవర్ డోస్ హాట్ షో.. క్లోజప్ సెల్ఫీలో అందాల విందు




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 25**:చాలా భాషలతో పోల్చుకుంటే తెలుగులోనే లోకల్ అమ్మాయిలు పెద్దగా అవకాశాలను దక్కించుకోవడం లేదు. ఫిల్మ్ మేకర్లు కూడా ఇక్కడ వాళ్ల కంటే వేరే ప్రాంతాల వాళ్లకే ఆఫర్లు ఇస్తున్నారు. ఈ పరిస్థితుల్లోనూ కొందరు తెలుగు భామలు హైలైట్ అయ్యారు. అందులో బోల్డు లేడీ ఇనాయా సుల్తానా ఒకరు. చాలా ఏళ్ల క్రితమే సినిమాల్లోకి వచ్చిన ఈ పిల్ల.. బిగ్ బాస్ షోతో యమ పాపులర్ అయింది. కానీ, ఆ తర్వాత డల్ అయింది. అయినా సోషల్ మీడియాలో మాత్రం యమ రెచ్చిపోతూనే ఉంటోంది. ఇందులో భాగంగానే తాజాగా ఇనాయా ఓ సెల్ఫీ వదిలింది. అది మీకోసమే! చాలా సినిమాలు చేసినా: ఇనాయా సుల్తానా చాలా ఏళ్ల క్రితమే సినిమాల్లోకి అడుగు పెట్టింది. మొదట్లో క్యారెక్టర్ రోల్స్‌లోనే చేసిన ఈ బ్యూటీ.. 'ఏవం జగత్' అనే సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 'బుజ్జి ఇలారా', 'నటరత్నాలు', 'యద్భావం తద్భవతి' వంటి ఎన్నో సినిమాల్లో నటించి మెప్పించింది. ఇలా ఎన్నో చిత్రాల్లో నటించినప్పటికీ ఇనాయాకు గుర్తింపు మాత్రం రాలేదు.

## టిల్లు గాని కోసం మళ్లీ వస్తున్న రాధిక.. 'టిల్లు 2' సెకండ్ సింగిల్ ప్రోమో రిలీజ్




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 25**:టాలీవుడ్ యాక్టర్ సిద్దు జొన్నలగడ్డ టైటిల్ రోల్‌లో నటిస్తున్న బ్లాక్ బస్టర్ సీక్వెల్ ప్రాజెక్ట్ టిల్లు 2 . డీజే టిల్లు ఫేం మల్లిక్‌రామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీని సితార ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన ఫన్ ట్రాక్ వీడియోతోపాటు ఫస్ట్ సింగిల్ టికెటే కొనకుండా పాటకు మంచి స్పందన వస్తోంది. ఇదిలా ఉంటే.. ఈ మూవీ నుంచి మేకర్స్ సెకండ్ సింగిల్ ప్రోమో విడుదల చేశారు.డీజే టిల్లు చూసినవారికి రాధిక క్యారెక్టర్ గురించి పెద్ద పరిచయం అక్కర్లేదు. ఈ మూవీలో హీరోయిన్ కంటే రాధిక అనే పేరే ఎక్కువ పాపులర్ అయ్యింది. అయితే టిల్లు 2 లో రాధిక ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఎందుకంటే రాధికా పేరు మీదనే సెకండ్ సాంగ్ ప్రోమో విడుదల చేశారు మేకర్స్.ఇక ఈ ప్రోమో చూస్తే.. రింగులా జుట్టు చూసి పడిపోయానే బొంగులా మాటలిని పడిపోయానే.. రంగుల కొంగు తాకి పడిపోయానే.. నీ గాలి సోకి నేను సచ్చిపోయానే రాధిక అంటూ ఫుల్ పార్టీ మోడ్‌లా సాగింది ఈ పాట. కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించిన ఈ పాటకు రామ్ మిరియాల పాడటమే కాకుండా సంగీతం అందించాడు. రాధిక ఫుల్ సాంగ్‌ను నవంబర్ 27 తేదీన సాయంత్రం 4.05 గంటలకు రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ మూవీ ఫిబ్రవరి 9, 2024 గ్రాండ్‌గా విడుదల కానుంది.


## పల్చటి చీరలో శ్రీయ ఫ్రీ షో.. 41 ఏళ్ల ఏజ్‌లోనూ హద్దు దాటి గ్లామర్ ట్రీట్



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 25:టాలీవుడ్‌లో కొంత మంది హీరోయిన్లు సుదీర్ఘ కాలం పాటు హవాను చూపించి స్టార్లుగా హల్చల్ చేశారు. అందులో సొట్టబుగ్గల సుందరి శ్రీయ సరన్ ఒకరు. చూపు తిప్పుకోకుండా చేయగల అందం, మెస్మరైజ్ చేసే నటనతో తక్కువ సమయంలోనే ప్రేక్షకుల మదులు దోచుకున్న శ్రీయ.. వరుసగా సినిమాల మీద సినిమాలు చేస్తూ దూసుకుపోయింది. మోడలింగ్ రంగంలో సత్తా చాటుతోన్నప్పుడే శ్రీయకు సినిమా అవకాశాలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆమె 'ఇష్టం' అనే తెలుగు చిత్రంతోనే హీరోయిన్‌గా ఎంటరైంది.శ్రీయకు 'సంతోషం' మూవీతో ఫస్ట్ హిట్ వచ్చింది. అప్పటి నుంచి ఏకధాటిగా సినిమాలు చేస్తూ.. హిట్లు మీద హిట్లు కొడుతూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఎదిగిపోయింది.పెళ్లి జరిగిన మూడేళ్ల తర్వాత ఓ బిడ్డకు తల్లినయ్యానని ప్రకటించి శ్రీయ అందరినీ ఆశ్చర్యపరిచింది. తల్లైనా కూడా ఈ అమ్మడు ఏమాత్రం గ్యాప్ తీసుకోకుండా షాకిచ్చేసింది.తాజాగా పలచని చీరలో శ్రియ తన ఫోటోలను నెట్టింట్టింట్లో షేర్ చేసింది.

## అలసిపోతున్నా ఆగడం లేదు..అతడి నుంచి మోటివేషన్ పొందుతున్న సమంత..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 25**:స్టార్ బ్యూటీ సమంత ప్రస్తుతం పూర్తిగా తన ఆరోగ్యం పైనే ఫోకస్ పెడుతోంది. సామ్ చివరగా ఖుషి చిత్రంలో విజయ్ దేవరకొండకి జంటగా నటించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత సమంత ఏ చిత్రానికి సైన్ చేయలేదు. తన ఆరోగ్యం కుదుట పడే వరకు సామ్ దాదాపు ఏడాది విరామం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. సమంతపై మాయో సైటిస్ ప్రభావం ఇంకా కొనసాగుతోంది. ఆ వ్యాధి నుంచి సామ్ కోలుకున్నప్పటికీ మునుపటి ఫిట్ నెస్ సాధించేందుకు సామ్ అనేక ప్రయత్నాలు చేస్తోంది. యోగా, ఆధ్యాత్మిక యాత్రలు చేస్తోంది. అంతే కాదు జిమ్ లో కసరత్తులు చేస్తూ చెమటలు చిందిస్తోంది. తాజాగా సమంత జిమ్ లో అంత్యంత కష్టమైన వర్కౌట్స్ చేస్తున్న దృశ్యాలని సోషల్ మీడియాలో ఫ్యాన్స్ తో పంచుకుంది. ఎంత కష్టమైనప్పటికీ ఛాలెంజ్ గా తీసుకుని సామ్ వర్కౌట్స్ చేస్తోంది. ఈ దృశ్యాలు నెటిజన్లని కదిలిస్తున్నాయి. సమంత కి హ్యాట్సాఫ్ చెబుతున్నారు.





## చూపించడంలో తెగించిన జబర్దస్త్ వర్ష... రెడ్ డ్రెస్ లో గుంటూరు కారం కంటే ఘాటైన అందాలు!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 25: జబర్దస్త్ వర్ష లేటెస్ట్ ఫోటో షూట్ వైరల్ అవుతుంది. రెడ్ డ్రెస్ లో హాట్ క్లీవేజ్ అందాలతో గుండెల్లో పాగా వేసింది. వర్ష బోల్డ్ ఫోటో సోషల్ మీడియాను షేక్ చేస్తుంది.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838